విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 06 ఆగస్టు 2024 8 పేజీలు

నీటి హక్కులను కాపాడాలి

- గత ప్రభుత్వం హయాంలో తప్పులు
- పునరావృతం కాకుండా చూడాలి
- ఏపీ రైతు సంఘం నాయకుల వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నది జలాల పునః పంపిణీ ద్వారా రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి కోరారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ముఖ్యమంత్రికి అందజేయాలంటూ జిల్లా అధికారులకు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు రెండో వారంలోపు రాష్ట్ర ప్రభుత్వం తమ వాదనతో కూడిన నివేదికను ఇవ్వాలని ఈపాటికే బ్రిజేష్ కుమార్ క్రిమినల్ కోరిందన్నారు. గత ప్రభుత్వ హయాం కాలంలో రెండు మూడు పర్యాయాలు ట్రిబ్యునల్ ఆదేశించిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని జనశక్తి విభాగం 2023 అక్టోబర్ ఆరో తేదీన భారత ప్రభుత్వం ద్వారా గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ గోదావరి నదుల నుండి తమకు కేటాయించిన నీటిని సమగ్రంగా విశ్లేషించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపించాలన్నారు. కృష్ణ గోదావరి నదులపై ఆంధ్రప్రదేశ్ చివరి రాష్ట్రమైనందున కృష్ణానది నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లభించిన నీతి కేటాయింపుల ప్రకారం కృష్ణా నదిలో 75% విశ్వసనీయతతో, సాలీన 2060 టీఎంసీల నీరు నదీ ప్రవాహం ద్వారాను, 70 టీఎంసీల నీరు ది జనరేటర్ విధానం ద్వారా లభిస్తుందని నిర్ధారించాలన్నారు. సదర నీటిలో మహారాష్ట్రకు 585 టీఎంసీల నీరు, కర్ణాటకకు 734 టీఎంసీల నీరు, చివరగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 81 టీఎంసీల నీటిని వినియోగించుకునే విధంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. జస్టిక్స్ బచావత్ ట్రిబ్యునల్ వివిధ రాష్ట్రాల మధ్య కృష్ణా నది జలాలను పంపిణీ చేసే విషయంలో అంతర్జాతీయంగా అమల్లో ఉన్న ప్రథమ వినియోగదారునికి, ప్రథమ హక్కు అనే సూత్రాన్ని అమలులో ఉన్న ఆనవాహితులను

మిగతా 2 లో ...

వలంటీర్లూ..అపోహలొద్దు!

- ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : వలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. వలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండిస్తూ సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వలంటీర్ల భవిష్యత్ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మంత్రి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ, మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల విషయంలో తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వలంటీర్లు తమ భవిష్యత్‌పట్ల ఎలాంటి భయాందోళనలకూ గురికావాల్సిన పని లేదన్నారు. భయాందోళనలకు గురిచేసే ఎలాంటి తప్పుడు కథనాలనూ వాలంటీర్లు నమ్మవద్దని, కుట్రపూరిత కథనాలతో ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే దుష్ట చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ సేవల ముసుగువేసి వలంటీర్ వ్యవస్థను రాజకీయంగా వాడుకున్నది వైసీపీ పాలకులేనని దుయ్యబట్టారు. ఏడాది కాలంగా వాలంటీర్ సేవలను రెన్యువల్ చేయకుండా దగా చేసిన గత పాలకులు ఇప్పుడు వాలంటీర్ల భవిష్యత్‌నూ దెబ్బకొట్టేందుకు నిరాధార, కుట్రపూరిత కథనాలను ప్రచారంలోకి తేవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. అంతేకాదు, ఎన్నికల సమయంలో వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం వాలంటీర్లచేత బలవంతంగా రాజీనామలు చేయించి దగా చేసిన విషయాన్ని ఇక్కడ మర్చిపోకూడదన్నారు. ప్రజా ప్రభుత్వంపై అక్కసుతో వైసీపీ పార్టీ ప్రచారంలోకి తెస్తున్న నిరాధార కథనాలు నమ్మి వాలంటీర్లు భయాందోళనలకు గురికావొద్దని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు చీరాలకు సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ఈ నెల 7వ తేదీన బుధవారం చీరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నారు. అమరావతిలో సోమవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. 7వ తేదీన చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో ఆ కార్యక్రమాన్ని అత్యంత వైభంగా నిర్వహించాలని సీఎం తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రమోటు చేయాలనే ఉద్దేశంతో చేనేతలు అత్యధికంగా ఉన్న చీరాలలో సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి బాపట్ల జిల్లాకు సీఎం హోదాలో చంద్రబాబు రానునున్నారు. ఈ నేపధ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు చీరాలలోని వీఆర్ఎస్ అండ్ వైఎన్నార్ కళాశాల ప్రాంగణంలో హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా సీఎం చేనేతలతో సమావేశమైయ్యే హాలను పలు ప్రదేశాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.

జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు

4 లో..

కుల జనగణన వెంటనే చేపట్టాలి

కలెక్టరేట్‌లో ఇండియా కూటమి నేతలు వినతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :
కుల జనగణన వెంటనే జరపాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి జిల్లా నాయకులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారికి సత్తిబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్,సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ వాళ్లు ఇండియాలో చివరిసారిగా 1931లో జరిగిన కుల జనగణన ప్రాతిపదికగా 2024 ఓబీసీ రిజర్వేషన్లు అమలు

చేయుట ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. భారతదేశం సార్వభౌమ లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం అని సమ సమాజ స్థాపన భారతదేశ లక్ష్యంగా ఆర్థిక రాజకీయ అసమానతలు తొలగించుట ద్వారా సామాజిక న్యాయ దిశగా ప్రభుత్వం పని చేయడానికి కుల జనగణన ద్వారా వివరాలు సేకరించాలన్నారు. దేశంలో వెనుకబడిన బలహీన తరగతులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.నాడు బిజెపి ప్రభుత్వం కుల జనగణన చేయటం కష్టం అని అది సమాజంలో అశాంతికి దారితీస్తుందని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. బీహారులో నితీష్ కుమార్ తేజస్వి యాదవ్ సంకీర్ణ ప్రభుత్వం అతి కొద్ది కాలంలో కుల జనగణన చేసి నిరూపించారన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు తమిళనాడు మొదలగు రాష్ట్రాలలో కుల జన గణన ప్రక్రియ ప్రారంభమైందని తమ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 50శాతం రిజర్వేషన్లు సీలింగ్ కూడా తీసివేస్తామని ప్రకటించారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే కుల జనగణన జరిపించి మెజార్టీ ప్రజలైన ఓబీసీ వర్గాలకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కుల జనగణన అవసరాన్ని అది సక్రమంగా జరగకపోవటం వలన జరుగుతున్న నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జాతీయ కాంగ్రెస్ బాపట్ల పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్,యువజన యువజన కాంగ్రెస్ నాయకుడు సాగర్, న్యాయ సలహాదారుడు అంగల కుదురు నటరాజన్, ఇండియా కూటమి నాయకులు వడ్లమూడి భాస్కరరావు,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయంలో నిర్వహించిన ప్రత్యేక కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, పథకాలు, క్షేత్రస్థాయిలో వాటి అమలు తదితర అంశాలపై కలెక్టర్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వివిధ అంశాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మరోవైపు జిల్లా కేంద్రం నుంచి జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణతో పాటు డి.ఆర్. ఓ.విశ్వేశ్వరరావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా ప్రకాశం భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాఠశాలకు వాక్యూమ్ క్లీనర్ వితరణ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈ ఏడాదిలో జరుపుబోయే వజ్రోత్సవ వావల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు పాఠశాలలోని రూములు దుమ్ము ధూళి సోకకుండా శుభ్రం చేసేందుకు 2024వ బ్యాచ్ సృజనాత్మకంగా ఆలోచించి రాష్ట్రంలో అన్ని పాఠశాలలో కల్లా ఈ పాఠశాల ప్రథమంగా ఉండాలని ఉద్దేశంతో 10వ తరగతి విద్యార్థులు అందరూ కలిసి తొమ్మిది వేల రూపాయలు విలువచేసే వాక్యూమ్ కూలర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముతోజు సుధాకర్కు అందజేశారు. విద్యార్థులు సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాలలో ఈఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. అందుకుగాను మా బ్యాచ్ జ్ఞాపకార్ధంగా వాక్యూమ్ క్లీనర్ను అందజేయడం ఆనందంగా ఉందన్నారు అన్ని పాఠశాలల్లో ఈ పాఠశాల ప్రథమంగా ఉండాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామనిఅన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముతోజు సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనలో ప్రత్తి పంట పరిశీలన

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని దేవనకొండ రైతు సేవ కేంద్ర పరిధిలో గ్రామాలలో క్షేత్ర సందర్శనలో భాగంగా వ్యవసాయ సంచాలకులు దర్శి కే.బాలాజీ నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు ఆధ్వర్యంలో దేవరకొండ గ్రామంలో రైతుల పండించిన పత్తి పంటలను సందర్శించి రైతులకు తగు సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ సంచాలకులు దర్శి కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతము పత్తి పంట జాతీయ దశలో ఉన్నది కావున రసం పీల్చుపురుగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది దీని నివారణ కొరకు పంట 30 40 రోజులప్పుడు కాండంపై పూత మోనోక్రో టోఫాస్, నీరు 1.4 నిష్పత్తిలో అలాగే 60 రోజులు ఉన్నప్పుడు ఈ మిడా క్లోప్రిడ్, నీరు ఒకటి పాయింట్ 20 నిష్పత్తిలో మొక్క లేత కాండానికి ప్రస్తుతం పూస్తే రసం పీల్చుపురుగును అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం'లో 308 అర్జీలు

విశాలాంధ్ర-ఒంగోలు : సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో 308 అర్జీలు వచ్చాయి. ముఖ్యమంత్రి నిర్వహించిన కాన్ఫరెన్స్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనడంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను వారు స్వీకరించారు. 'మీకోసం' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున ఈ అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సునీల్, వరకుమార్, లోకేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మి, సువర్ణమ్మ పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై సెబ్ అధికారులు దాడులు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోనిఇ ఓబులాపురం తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో సోమవారం నాటు సారా స్థావరాలపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడంతో పాటు 10 లీటర్లు నాటు సారాను ఓ ద్విచక్ర వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారైనట్లుగా సీఐ కొండారెడ్డి తెలిపాడు.

కార్పొరేట్లను తరిమికొట్టండి

- బడా కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడాలి
- రైతు కూలీ, పేదల ద్రోహి మోదీ
- తెల్ల దొరలను మించిన నల్ల దొరల దోపిడి
- 9న దేశవ్యాప్తంగా 'క్విట్ కార్పొరేట్' ఉద్యమం

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో సంపద సృష్టికర్తలైన రైతులు, వ్యవసాయ కూలీల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదవ తేదీన రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కఠినంగా అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చింది అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 38,39 ల ప్రకారం దేశ సంపద దేశంలోని ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి కల్పనకు వినియోగించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా ఆ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యక్ష పనులను దేశంలో 30% నుండి 20 శాతానికి తగ్గించారన్నారు. దీంతో ఏడాదికి కార్పొరేట్ శక్తులకు రూ. 1 లక్ష 45 వేలు కోట్లు ఆదాయం మిగులుతుండగా, ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందన్నారు. పేదలు, సామాన్య ప్రజలు, ఉద్యోగ కార్మికులు బ్యాంకులలో దాచుకున్న సొమ్మును నిలువనా కార్పొరేట్ శక్తులకు రుణం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తలుపులు బార్లా తెరిచారు అన్నారు. రుణా0.3 జోలు తీసుకున్న కార్పొరేట్ శక్తులు తాము కట్టగలిగే స్థితిలో ఉన్న రుణాలు చెల్లించలేమని, దివాళ తీశామని చేతులెత్తి వేస్తే వాటిని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం అత్యుత్సాహం చూపిందన్నారు. ఏడాది తిరగకుండానే ఎగవేసిన వారికే తిరిగి మళ్ళీ రుణాలు ఇచ్చేలా అన్ని రకాల వసతులు కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రకారంగా గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం రూ. 11 లక్షల కోట్లు ప్రజా ధనాన్ని దోచిపెట్టిందన్నారు.గత 10 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు పన్నుల రాయితీ ద్వారాను, దివాలా ప్రకటనల ద్వారా రద్దు చేసిన మొత్తం రూ.25.50 లక్షల కోట్లు దేశ సంపదను కొల్లగొట్టారు అన్నారు. బ్రిటీష్ పాలనలో కన్నా ప్రస్తుతం దేశంలో ఆర్థిక అసమానతలు హెచ్చు స్థాయిలో ఉన్నాయని ఈపాటికి పలు నివేదికలు పేర్కొన్నాయి అన్నారు. 70 కోట్ల భారతీయులు సంపద కేవలం 21 మంది కోటీశ్వరుల సంపద కన్నా తక్కువగా ఉండటం గమనార్హం అన్నారు. అతి తక్కువ ఆదాయం పొందుతూ ఉన్న 70 కోట్ల మంది ప్రజలకు దేశ సంపదలో మూడు శాతం వాటా, జాతీయాదాయంలో 13 శాతం ఉంటున్నప్పటికీ, జీఎస్టి కి 64శాతం నుండి జమ అవుతుందన్నారు. అధిక ఆదాయం ఉన్న పది శాతం ధనవంతుల వద్ద దేశ సంపదలో 77శాతం, జాతీయ ఆదాయంలో 57శాతం ఉండగా, వారి నుండి కేవలం జీఎస్టీ లో మూడు శాతం మాత్రమే జమ అవుతుందన్నారు. 2014లో ముకేశ్ అంబానీ సంపద రూ. 1.42 లక్షల కోట్లు నుండి 2024 నాటికి రూ. తొమ్మిది లక్షల కోట్లు పెరిగింది అన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుజ్జూరి జయంతి బాబు, పమిడి వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు నాగరాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంగనాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే బాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పీవీఆర్ చౌదరి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, ఇఫ్టియు నాయకులు ఎం ఎస్ సాయి, రైతు సంఘం జిల్లా నాయకులు మండవ శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా వి బాలకోటయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన దయాలసిస్ సెంటర్‌ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాలసిస్ సెంటర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దయాలసిస్ సెంటర్‌ని పరిశీలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన గిద్దలూరు ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు లేకపోవడాన్ని గుర్తించి, దయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో దయాలసిస్ రోగులు, దయాలసిస్ చేయించు కోవాలంటే మార్కాపురం, నంద్యాల వెళ్లవలసిన పరిస్థితి ఉండేదని అన్నారు. అలానే గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని వందల పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి మన ప్రాంతాల సమస్యలను తీసుకువెళ్లి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డా. సూరిబాబు, డా. ఆదాం, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్రాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మరియు పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నీటి హక్కులను కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

అనుసరించి నీటిని కేటాయించాలని పేర్కొన్నారన్నారు. 1969 సెప్టెంబర్ 30కు ముందు వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న కేంద్ర జల సంఘం వారి ఆమోదంతో నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించి నీరు కేటాయించాలని తెలిపారు అన్నారు. కర్ణాటక రాష్ట్రం లేవనెత్తిన పరీవాహక ప్రాంతాల నిష్పత్తిలో నీటిని కేటాయించాలని కోరిన కోరికను ట్రిబ్యునల్ నిర్మొహమాటంగా తిరస్కరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన చట్టం 2014, గత ట్రిబ్యునల్ వారి తుది ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏ విధమైన అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మరియు నిర్మించాలని తలపెట్టిన ప్రాజెక్టులు ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఫేజ్ టు తదితర నిర్మాణాల వలన దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు జరిగే అనర్థాలను కిడ్డీల వారికి నివేదించవలసిన ఉందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును సాగర్ జలాలతో నింపాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టుకు దిగువన నాగార్జునసాగర్ ఎడమ కాలవ నుండి తెలంగాణ 99 టీఎంసీల నీటిని, ఆంధ్రప్రదేశ్ 33 టీఎంసీల నీటిని వినియోగించవలసి ఉందన్నారు, కానీ మన రాష్ట్రానికి రావలసిన 33 టీఎంసీల నీరు, ముఖ్యంగా మూడు, నాలుగు జోన్లకు ఏ సంవత్సరంలో కూడా మీరెందించిన పరిస్థితి లేదని వివరించాల్సి ఉందన్నారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల వర్షపు నీటిని నిలువలు చేసుకునే అమలుపర్చుకోవటం వలన రాష్ట్రానికి రావలసింది నీరు సక్రమంగా లభించని పరిస్థితి నెలకొంది అన్నారు. డెల్టా ప్రాంతంలో సుమారు 70 లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాలకు నాగార్జునసాగర్ నుండి నీటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలన్నారు. నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తిని వ్యవసాయ, సాగునీటి అవసరాలను అనుసంధానించాలన్నారు. ప్రతి సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ అంశాలపై చర్చించేందుకు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, సాగునీటి నిపుణులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు, డి చంద్రశేఖర్ బాబు, గుంటూజి ప్రసాద్, పీవీఆర్ చౌదరి, కే వెంకటేశ్వర్లు, జి బాలకోటయ్య, మందాడి శేషయ్య, పి సిద్దయ్య, శ్రీరామ్ శ్రీనివాసరావు, చెరుకూరి వాసు, కనపర్తి ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు నూతన తహసీల్దారుగా ఎల్ లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా నకరికల్లు మండల తహ సీల్దార్‌గా పని చేస్తూ బదిలీపై ముండ్లమూరుకు విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన జే మధుబాబు పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు వెళ్లారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భూ సమస్యలు ఉంటే తనను స్వయంగా కలిసి విన్నవించ వచ్చని తెలిపారు. సమస్యలను తక్కువ సమయంలో పరిష్కరించడానికి సిబ్బంది సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు నూతన తహసిల్దార్‌ను పూలమాలతో దుశాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ సర్వే డిప్యూ టీ తహసిల్దార్ ఏ స్రవంతి, ఆర్ఐ కె.వి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పోగులు శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వీఆర్వోలు కే దయానందం, అయ్యప్ప రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జాన్ లిపి, బ్రహ్మ తేజ, గురవయ్య, రమణ, పున్నారావు, మస్తాన్, పెద్దన్న, కోటయ్య, సుశీల, శ్రీనివాసరావు, దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పంటను నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము వేసిన అన్ని రకాల పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ తెలిపారు. మండలంలోని వేముల బండ గ్రామంలో సాగు చేసిన నువ్వు పంటను సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జూన్ నెల నుండి ఇప్పటివరకు వరకు వేసిన అన్ని రకాల పంటలు వివరాలను మీ గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ సహాయకులను కలిసి పంట నమోదు కావాల్సిన ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్కు, బ్యాంకు ఎకౌంటు, జిరాక్స్ లతోపాటు, మొబైల్ నెంబర్‌ను తీసుకువెళ్లి పంట నమోదులో పేరు రాయించుకోవాలని కోరారు. పంటలు నష్టపోయిన సమయంలో, పంట నష్టపరిహారం రావాలంటే ఈ క్రాఫ్ లో పేరు నమోదయి ఉండాలి అన్నారు. రైతులు తమ పంటలను అమ్ము కోవాలంటే పంట నమోదులో పేరు నమోదయి ఉండాలి అని చెప్పారు. ప్రభుత్వం నుండి వ్యవసాయ పరికరాలు రావాలన్న పంట నమోదులో పేరు నమోదయి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు తిప్పేస్వామి, వెంకటయ్య. ఎంపీ ఈవో నరేంద్ర, అబ్దుల్ రజాక్, రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత సూచించారు. మండలంలోని పసుపు గల్లులో గల అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలకార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు టీ కాలను క్రమం తప్ప కుండా చేయించాలన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మద్యం బాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వి నాగమల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శంకరాపురం గ్రామ సమీపంలోని రోడ్డు వెంబడి మద్యం సేవిస్తూ ఉండగా వారిని గమనించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మద్యం తాగే అలవాటు ఉన్నవారు ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంబడి తాగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

దర్శి సీఐ షేక్ సమీముల్లా

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దర్శి సీఐ షేక్ సమీముల్లా అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో సోమవారం టిడిపి ఇరువర్గాల వారిని గ్రామంలోని రామాలయం వద్దకు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా దర్శి సీఐ సమీముల్లా మాట్లాడుతూ గతంలో జరిగిన హత్య యత్నం కేసుల విషయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శంకరాపురం గ్రామంపై ప్రత్యేక దృష్టి సాధించామని, గతంలో జరిగిన విధంగా ఏదైనా చిన్న సమస్య తలతితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణానికి గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఎస్సై వి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పంతాలకు పట్టింపులకు పోయి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిని గుర్తించి జైలుకు పంపడం జరుగు తుందన్నారు. పోలీసు వారు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి మళ్లీ గొడవకు పాల్పడితే మీ కుటుంబాలతో పాటు, మీ జీవితాలతో పాటు, మీ బిడ్డల జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిహెచ్ వెంకటేశ్వర్లు, కే.అంకారావు, ఏసుబాబు, మహేష్, ప్రేమ నిధి, కాసిం,తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో సిబ్బందిని నియమించాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎస్సి 2, జూనియర్ కాలేజీహాస్టళ్లలో సిబ్బందిని నియమించాలని డిప్యూటీ తహసీల్దార్ ఆకులు రవిశంకర్‌కి దళితసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. దర్శి తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవిశంకర్‌కు రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ కేంద్రంలో ఎస్సీ 2 హాస్టల్లోసుమారు 45మంది దళితపేద విద్యార్థులు చదువుకుంటున్నారు. కానీ అక్కడ సిబ్బంది నైట్ వాచ్మెన్ లేక పేద విద్యార్థులు ఇంటికి పైనమైన ఘటన దర్శి నియోజకవర్గంలో ఉందని ప్రస్తుతం12 మందివిద్యార్థులు చదువును అభ్య సిస్తున్నారు. వారు కూడా ఇంటికివెళ్లే పరిస్థితిలో ఉన్నారు. ప్రస్తుతం వార్డెన్ ఈ నెల 31 తారీఖున రిటైర్డ్ అవుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఎస్సీ 2 హాస్టల్లకు జూనియర్ కాలేజ్ హాస్టల్కు దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సిబ్బంది నియమించాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి ప్రసాద్, మల్లెల జాన్ ప్రసాద్, ఎర్రగుంట్ల నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలి

విశాలాంధ్ర-మర్రిపూడి : పుట్టిన శిశువులకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విద్యాసాగర్ తల్లులకు సూచించారు. మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ నందు సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగించాలి అని తెలిపారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండును మరియు అధిక పోషకాలు కలిగి ఉండుని తెలిపారు . ఆరు నెలల వరకు తల్లిపాలనేబిడ్డ కు ఆహారంగా ఇవ్వవలెను. తల్లిపాలు శరీరానికేగాక మెదడు చురుకుగా పని పనిచేయుటకు దోహదపడుని, అలాగే తల్లిపాలు బిడ్డకు నిమోనియా రాకుండా, అతి సారా వ్యాధి వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరుస్తుంది అలాగే మధు మేహం, స్థూలకాయం వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. తల్లి బిడ్డకు పాలు ఇచ్చినందువలన తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ప్రమాదం చాలా తక్కువగా ఉండునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సారమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

ప్రకాశం పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 19-08-2024 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి: 14537 14588 14596 14615 14629 14635 14646 14660 14661 14662 14664 14665 14674 14689 14698 14700 14701 14702 14703 14705 14707 14710 14717 14728 14731 14753 14794 14800 14802 14833 14851 14855 14918 14919 14945 14994 14995 15013 15035 15037 15039 15049 15050 15051 15053 15062 15072 15082 15083 15100 15105 15106 15146 15148 15155 15160 15189 15191 15200 15224 15227 15939 16109 16158 16160 16161 16182 16184 16262 16291 16345 16368 16372 16377 16388 16390 16404 16465 16482 16491 16492 16495 16510 16525 16530 16532. **కందుకూరు:** 2803 3170 3653 4805 4818 4823 4825 4835 4845 4847 4852 4853 4855 4865 4877 4879 4886 4902 4919 4947 4953 4957 4965 4975 4979 4983 5002 5005 5032 5046 5047 5048 5056 5057 5067 5081 5089 5093 5425 5442 5448 5449 5461 5466 5497 5498 5543 5572 5583 5584 5602 5607 5638 5645 5646 5651 5658 5668 5961 5971 5972 5982 6010 6018. **మార్కాపూర్:** 11884 11885 11894 11895 11899 11907 11918 11921 11927 11933 11935 11937 11938 11939 11943 11950 11951 11960 11961 11962 11963 11964 11965 11969 11974 11975 11976 11978 11981 11982 11984 11985 11988 11990 11997 12001 12002 12006 12008 12009 12010 12011 12012 12015 12016 12027 12029 12032 12033 12035 12036 12041 12045 12048 12056 12069 12091 12094 12096 12102 12118 12132 12144 12161 12164 12167 12168 12174 12180 12184 12189 12192 12193 12204 12213 12222 12224 12225 12236 12242 12245 12248 12264 12265 12269 12275 12285 12291 12292 12294 12298 12311 12312 12323 12325 12335 12346 12348 12359 12363 12839 12840 12848 12861 12920 13033 13090 13099 13123 13129 13142 13155 13158 13167 13177 13178 13180 13181 13182 13200 13203 13228 13236 13239 13250 13260 13262 13273 13288 13302 13316 13317 13741. **ఒంగోలు:** 5756 9261 9283 9284 9293 9307 9319 9321 9329 9333 9334 9336 9338 9339 9340 9344 9347 9353 9355 9356 9357 9376 9411 9421 9423 9429 9430 9438 9452 9496 9503 9510 9540 9551 9563 9568 9574 9576 9584 9587 9588 9590 9597 9611 10013 10021 10059 10064 10152 10215 10234 10300 10597 10598 10599 10600 10648 10690 10707 10725 10727 10736. **ఒంగోలు-2:** 12800 12926 12949 12951 12962 12964 12966 12980 12981 12984 12985 12987 12996 13004 13010 13036 13100 13101 13126 13181 13224 13264 13272 13284 13298 13363 13370 13380 13395 13410 13422 13430 13987 13999 14020 14026 14104 14125 14136 14138 14155 14186 14205 14212 14230 14235 14236 14271 14296 14297 14308 14809.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చేప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **18-08-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456.**

తేది: 06-08-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

ప్రతిభ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీగౌతమీ డిగ్రీ కళాశాల ఫస్ట్ ఇయర్ విద్యార్థులు రెండవ సెమీస్టర్‌లో ప్రతిభ చాటి ఉత్తమ ఫలితాలు సాధించటంతో అడ్మిన్ నాని ప్రోత్సాహక బహుమతులను సోమవారం అందజేశారు. బీకామ్ కంప్యూటర్స్‌లో షేక్. షమీమా, గాజుల నరసింహారాజు, బీఏలో మేళం ఉదయ్ కిరణ్, పఠాన్ అఫ్రీన్‌ఖాన్, షేక్.అబ్దుల్ అజీజ్ ఉత్తమ మార్కులు సాధించారు. వారిని మరింత ప్రోత్సహించేందుకు తాను ఈ బహుమతులు అందజేస్తున్నట్లు నాని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది, విద్యార్థులున్నారు.

నెలాఖరకు కంది విత్తనాలు వేయొచ్చు

విశాలాంధ్ర-దొనకొండ: ఆగష్టు నెలాఖరు వరకు కంది విత్తనాలు సాగు చేయవచ్చని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.జి.రమేష్ తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, గుంటూరు లాం పామ్ వారు ఏర్పాటు చేసిన కంది ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్, సెప్టెంబర్ నెలలో కంది వేసే వారు సాలుకు సాలుకు మధ్య దూరం తగ్గించాలన్నారు. లాం ఫామ్ శాస్త్రవేత్త డా.సాంభశివరావు, డా.రాజేష్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రానికి బాదాపురం గ్రామాన్ని ఎంపిక చేసి 20 మంది రైతులతో సౌభాగ్య అనే నూతన కంది సాగు చేయించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ, సహాయకులు రవితేజ, విన్నీబాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, కేజబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య నిపుణులు శ్రీనివాసగౌడ్ కంటి పరీక్షలు సోమవారం నిర్వహించారు. మొత్తం 45 మందికి కంటి అద్దాలు అవసరమైనట్లు గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అద్దాలు వచ్చిన వెంటనే అందజేస్తామన్నారు. విద్యార్థులు కళ్ళు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి ఆకు కూరలు ఎక్కువగా తినాలని, టీవీ, మొబైల్ ఫోన్, కంప్యూటర్ వంటివి ఎక్కువగా చూడవద్దంటూ సూచించారు. కార్య క్రమంలో హెచ్‌ఎం రామాంజనేయులు, ప్రత్యేకాధికారి మమత, ఎంఎల్ పీహెచ్ రూతమ్మ, ఏఎన్‌ఎంలు లీలాబాయి తదితరులున్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం. మనందరి బాధ్యతగా తీసుకుందాం' అనే నినాదంతో మండలంలోని మారెళ్ళ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. 6 నెలల వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఆ తరువాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని అన్నారు. తల్లి పాలపై అపోహలకు లోనుకావద్దన్నారు.

జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి
- కార్పొరేట్ సంస్థల సంపద పునఃపంపిణీ జరగాలి
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సమ్మేళనాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : సెప్టెంబరు 1,2,3 తేదీలలో విశాఖపట్నంలో జరిగే ఎఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఒంగోలు మల్లయ్య లింగం భవన్లో సమ్మేళనాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఏర్పడినది జాతీయ కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. ఏఐటీయూసీ ఈ దేశ స్వాతంత్రం కోసం కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి బ్రిటిష్ వారికి ఎదురు నిలిచిన అనేక త్యాగాల తో పోరాడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటిసి అన్నారు. అదేవిధంగా దేశంలో స్వాంత్రానికి పూర్వం తరువాత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులుగా స్వతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ లాలా లజపతిరాయ్ జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ ఎస్ ఏ డాంగే, ఇంద్రజత్ గుప్తా ఏవి బర్దన్, కేవిల్ మహేంద్ర రాజ బహుదూర్ గౌడ్, మగ్గం మొహిదీన్ ,ఎంఎస్ కపర్తి వై విజయ్ కుమార్ ఉద్యోగ వర్గాలను కార్మికులను కూడగట్టి ఐక్యంగా పోరాడాలన్నారు. 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లో గత 15 సంవత్సరాలుగా వేతనాలు పెంచలేదని విద్య వైద్య సౌకర్యాలు మెరుగైన వేతనాలు పెన్షన్ కరువయ్యి అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో మన విశాఖపట్నంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జరగటం చారిత్రిక ప్రాధాన్యత సంత్రించుకుందన్నారు .గత పది సంవత్సరాలుగా దేశాన్ని ఏలిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్ టెలికం రైల్వే రోడ్లు ఓడ్రేవులు పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు కారు చౌక కట్టుబెట్టాయన్నారు. కనుక ఉద్యోగ కార్మిక వర్గం చైతన్య వంతమై మరలా తమ హక్కులను చట్టాలను కాపాడటం కోసం సన్నద్ధం కావాలని చెప్పి పిలుపునిచ్చారు. ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఎలాంటి చట్టాలకు హక్కులకు నోచుకోకుండా వెట్టి చాకిరి గురవుతూ ఆధునికమైన కుటుంబ జీవనానికి దూరమవుతూ నాన్న రకాలుగా ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులు ఆటో కార్మికులు వీధి వ్యాపారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు మున్సిపల్ కార్మిక నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కరోనాకాలంలో విలవిలాడుతున్న సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా పారిశుద్ధ కార్మికులైన కోవిడ్ కార్మికులను ఆదుకొని ఆప్ కాస్ లో చేర్చి పని భద్రత కల్పించి పర్మినెంట్ కార్మికులతో పాటు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. విశాఖపట్నంలో జరుగు సమ్మేళనాలు సందర్భంగా జరుగు ప్రదర్శన బహిరంగ సభలో ఉద్యోగ ,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల బాలకోటయ్య ,పాటిబండ్ల సిద్దయ్య, దాసరి పెదబాబు హమాలీ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, మంద ఇజ్రాయిల్ పావులూరు అంజయ్య పాల్గొన్నారు.

చదువు కాదు..వంట చేయిస్తున్నారు

- ప్రతి వారం వంట వారితోనే..
- ఆదివారం 750 చపాతీలు చేయించిన వైనం
- యర్రగొండపాలెంలో వెలుగుచూసిన ఉదంతం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారు. చదువుకోవాల్సిన వారికి వంట పనులు అప్పగిస్తున్నారు. ఆదివారం ఉదయం సోఫెన్ కోసం 8వ తరగతి విద్యార్థులతో సుమారు 700 చపాతీలు చేయించారు. పిండి కలపడం దగ్గర నుంచి పెనం మీద చపాతీ కాల్చే వరకు మొత్తం వారికే అప్పగించారు. ఉడికించిన కోడిగుడ్డు పక్కు తీయడం వంటివి చేయించారు. కొంత కాలం నుంచి ఈ తంతు సాగుతుండగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలపడంతో ఆదివారం బయటపడింది. పనులు చేయని విద్యార్థులకు శిక్షలు వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బజీడీఏ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ గురుకులంలో మొత్తం 350 మంది విద్యార్థులు ఉంటున్నారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు వంతుల వారీగా బాధ్యతలు అప్పగించి వంట పనులు చేయిస్తున్నారు. ఇక్కడ వంట మనుషులు, స్వీపర్లు, మొత్తం ఐదు మంది ఉండాల్సి ఉండగా నలుగురు మాత్రమే ఉన్నారు. ఈ నలుగురు కూడా పర్మినెంట్ వర్కర్లు రాదు. వీరితో పనులు చేయించుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. దీంతో విద్యార్థుల చేత వెట్టిచాకిరి చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు తగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చదువు అభ్య సించడానికి వచ్చిన వారికి ఈ తిప్పలేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై గురుకుల ప్రిన్సిపల్ సురేష్ బాబును సంప్రదించగా నలు గురు సిబ్బందిలో ఇద్దరు సెలవు పెట్టడంతో సాయం తీసుకున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలు పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల మండలం జనసేన ఆధ్వర్యంలో రాచర్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఆఫీసులలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి చిత్రపటాలను జనసేన ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం మరియు డిప్యూటీ సీఎం అహర్నిశలు కష్టపడుతూ సంక్షేమాన్ని అందిస్తూ దానితోపాటు అభివృద్ధిని కూడా ఆకాంక్షిస్తూ అధికారం చేపట్టిన 60 రోజుల వ్యవధిలోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇదేవిధంగా మరి ఎన్నో అభివృద్ధి పనులు అందించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి వెంకట్రావు, వేశ పోగు చిన్న, రామకృష్ణ చారి, షేక్ రసూల్, లంక జనార్ధన్, కన్ రాజుల రాజశేఖర్, బాల కోటేశ్వరరావు, గురు శేఖర్, అలిశెట్టి విజయ్, వేల్పుల రవితేజ, సలీం, చెంచయ్య, పాల్గొన్నారు జనసేన ప్రజల పక్షాన సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

అగస్తేశ్వర ఆలయంలో న్యాయమూర్తి పూజలు

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూరులో వేంచేసియున్న శ్రీత్రివిక్రమ, అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం పర్చూరు కోర్టు న్యాయమూర్తి శాంతి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్వామివారి అభిషేకంలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య న్యాయమూర్తి శాంతిని సత్కరించారు.

జీవో 117 రద్దు చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్

విశాలాంధ్ర - చీరాల : ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేస్తున్న జీవో 117ని రద్దు చేయాలని జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు.సోమవారం చీరాల మండలంలోని పాఠశాలల్లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో రెండు మీడియంలు కొనసాగించాలని, ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలని,అవసరం ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు.ఉద్యోగులు ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని,ఉన్నత పాఠశాలలో ఒక డిజిటల్ అసిస్టెంట్ నియమించాలని,ఎయిడెడ్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటుకు అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ప్రభాకర్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు శివయ్య,చీరాల మండల బాధ్యులు యేసురత్నం,వెంకటేశ్వర్లు,చీరాల పట్టణ బాధ్యులు రాజ్ కుమార్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తత అవసరం

పంచాయతీ కార్యదర్శి విజయవర్ధని

విశాలాంధ్ర - రేపల్లె : పారిశుధ్య కార్యక్రమంలలో భాగంగా రేపల్లె మండలం పెనుమూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఎంపీపీ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి విజయవర్ధని నిర్వహించారు.గ్రామంలో మురుగ కాలువలలో చెత్తాచెదారం తొలగింపు,నీరు సక్రమంగా పారుదల అయ్యేవిధంగా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి పరిచే విధంగా కార్యక్రమం,దోమల నిర్మూలన భాగంలో ఫాగింగ్ చేయుట వంటి కార్యక్రమాలు,ఎంపీపీ పాఠశాలలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సమీపంలోని గ్రామస్తులను స్కూలులో తల దాచుకునే విధంగా సహాయక చర్యలు ముందు జాగ్రత్తగా పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, మహిళా పోలీసులు చేపట్టారు.గ్రామ పంచాయతీల విస్తరణాధికారి పి.ఆర్.ఆర్.డి,రేపల్లె అధికారి కేఎస్ మల్లికార్జునరావు పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయవర్ధని,వీఆర్వో,మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు,ఎంపీపీ,యూపీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెంలో పోలీస్ పికెట్ ఏర్పాటు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం పాతూరుకు చెందిన కొంతమంది యువకులు,కొత్తూరుకు చెందిన యువకులు పాత గొడవల నేపథ్యంలో ఆదివారం రాత్రి దండుబాటలోని మసీదు వద్ద కొట్టుకొనే ప్రయత్నం చేసినట్లు ఇంచార్జి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. వెంటనే గొడవలు పెద్దవి కాకుండా అక్కడ నుంచి పంపించి వేశామన్నారు.గొడవలు మరలా జరగకుండా సిబ్బందితో పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకరిస్తా

ఎమ్మెల్యే మాలకొండయ్యకు సన్మానం

విశాలాంధ్ర - చీరాల : ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొండయ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మాట్లాడుతూ చీరాల ప్రజల ఆదరాభిమానాలు సంపాదంచిన ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రజారంజకంగా పరిపాలన కొనసాగించాలన్నారు. చీరాల అభివృద్ధి కొండయ్యతోనే సాధ్యమని అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తానన్నారు.చీరాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తానన్నారు.చీరాల ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తానని చీరాలను అభివృద్ధి చేసేందుకే ప్రజలు తనకు ఈ అవకాశం ఇచ్చారన్నారు. ముందుగా ఆర్యవైశ్యులు నల్ల గాంధీ బొమ్మ దగ్గర నుండి భారీ ర్యాలీగా కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపానికి విచ్చేశారు.అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి,పుల కిరీటం ధరింపజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర కార్యదర్శి నాతని ఉమామహేశ్వరరావు, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు,కౌతవరపు జనార్ధన్ సభాధ్యక్షులు పుత్తూరు సుబ్బయ్య, బాలకృష్ణ,జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్,ఆర్కే నాయుడు,చీరాల పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోకస్ ఐకేర్ సేవలు అభినందనీయం

టీడీపీ నేత అనగాని శివప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ఫోకస్ ఐ కేర్ కంటి ఆసుపత్రిలో అధునాతన లేజర్ టెక్నాలజీ కలిగిన కంటి శుక్లాల ఆపరేషన్ చేయు పరికరంను రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి సేవలను కొనియాడుతూ తీర ప్రాంత ప్రజలకు ఇదొక మంచి అవకాశమని, ఫోకస్ ఐ కేర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో గుర్తించిన వారికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేసేందుకు గాను ఫ్యాకో పరికరం దోహదపడుతుందన్నారు. తీర ప్రాంత ప్రజలకు నూతన టెక్నాలజీతో కంటి ఆపరేషన్ చేస్తున్న ఫోకస్ ఐ కేర్ సేవలు అభినందనీయమ న్నారు.ఫోకస్ ఐ కేర్ డైరెక్టర్ కె.కిషోర్‌బాబు మాట్లాడుతూ రేపల్లెలో ఫోకస్ కంటి హాస్పటల్ ప్రారంబించి దరిదాపు రెండు సంవత్సరాలు కావస్తుందన్నారు.ఫోకస్ కంటి హాస్పటల్ రేపల్లె నియోజకవర్గ చుట్టుపక్క గ్రామాలలో ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించేటందుకు నివారించదగిన అంధత్వాన్ని తొలగించే ఉద్దేశ్యంతో స్థాపించబడింది అన్నారు. ఇప్పటివరకు 13000 మంది ఔట్ పేషెంట్లను పరీక్షించారు.1500లకు పైగా కంటి శుక్లాల ఆపరేషన్లు జరిగాయి.తీర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో బాపట్ల జిల్లాలో ఎక్కడా లేని కంటి వైద్యానికి సంబంధించి ఫ్యాకో మిషన్‌ని రేపల్లెలో ఏర్పాటు చేశామన్నారు.ఫ్యాకో పరికరం ద్వారా శుక్లాలను తొందరగా కంటి నొప్పి కుట్టు,కట్టు,కోత లేకుండా లేజర్ ద్వారా కంప్యూటర్ పద్దతిలో చేయవచ్చు అని కంటిలో ఎటువంటి సమస్య ఉన్న అసమస్యను పరిష్కరించవచ్చున్నారు.కంటిలో ఉన్న బ్యాగ్ సరిగ్గా లేని వారికీ ఆపరేషన్ చేస్తే లోపల ఉన్న విట్రియస్ అనేది లీక్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.అటువంటి సమస్య ఉన్న వారికి ఈమిషన్ ద్వారా బ్యాగ్ను సరి చేసి,ఆపరేషన్ సజావుగా అయ్యే విధంగా చేయడం ఈ మిషన్ యొక్క ప్రత్యేకత అన్నారు. ఇటువంటి మిషన్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో 10 వరకు వున్నాయి. అందులో మన బాపట్లజిల్లాలో మన దగ్గర మాత్రమే ఉంది.కావున ఈ అవకాశాన్ని రేపల్లె పరిసర ప్రాంత ప్రజలు ఫోకస్ ఐ కేర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటేశ్వరరావు డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ అఖిల,డాక్టర్ రమేష్, మార్కెటింగ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకపల్లిలో ఇల్లు దహనం

విశాలాంధ్ర - రేపల్లె : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు రాతి గోడలతో నిర్మించిన పూరిల్లు అగ్నికి ఆహుతి అయిన సంఘటన సోమవారం ఉదయం రేపల్లె పట్టణంలోని ఇసుకపల్లి 16 వార్డు వేపాలమ్మ చెరువు వద్ద జరిగింది. వివరాల ప్రకారం రేపల్లె అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారి సాంబశివరావు తెలిపారు.ఇసుకపల్లి 16 వార్డుకు చెందిన కట్ట సురేష్ గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి లక్షన్నర రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది వెంటనే వెళ్లి మంటలను అదుపు చేశారు.గృహ యజమాని కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో ప్రాణాలు కాపాడుకున్నారు.సంఘటన జరిగిన స్థలాన్ని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ కరేటి శివ కోటేశ్వరరావు,రెవెన్యూశాఖ అధికారులు,పలువురు టిడిపి నాయకులు,పరామర్శించి బాధితులకు అండగా ఉంటామని తెలిపారు.

బల్లికురవ తహసీల్దార్‌గా కవిత

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన తహసిల్దార్‌గా డి.కవిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ సుభద్ర ఇటీవల బదిలీపై వెళ్లారు.బాపట్ల జిల్లా అమృతలూరు తాసిల్దార్‌గా పనిచేస్తూనా కవిత బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

ఘనంగా తులసీదాస్ జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : శ్రావణ శుద్ధ పాడ్యమి సోమవారం హనుమాన్ చాలీసా వ్రాసిన తులసీదాస్ జయంతి కార్యక్రమం ఐలవరం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి హనుమాన్ చాలీసా కార్యక్రమం భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు .అనంతరం అందె రవీంద్ర (మంగళగిరి) వారి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రయోజన ప్రముఖ పడమట వెంకటేశ్వరరావు, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,వేల్పూరి శ్రీనివాసరావు,వామనపల్లి కోటేశ్వరరావు,కొసనం భాస్కర వెంకటరమణ,కౌతరపు శివశంకర సిద్ధాంతి,సుబ్రహ్మణ్య ప్రసాద్ కోసనం వాణి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలోని తల్లిపాల వారోత్సవాల సభలో ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో ఉండే నిర్వకులుపై ఎంతో నమ్మకంతో కేంద్రాలకు పంపిస్తున్నారని ఆటపాటలతో కూడిన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వారికి అందజేయాలని కోరారు. సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కార్యాలయాలను తెరిచి కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత పిల్లల చూసుకోవడంతో పాటు,కేంద్రాలలో ఉన్నంతసేపు సంరక్షణకు ఎంతో బాధ్యతగా ఉండాలన్నారు. ప్రధానంగా ఆయాలు చిన్నారులను ఇంటి వద్ద నుంచి తీసుకురావడంతో పాటు అంతే,బాధ్యతతో జాగ్రత్తగా చిన్నారులను వాళ్ళ తల్లుల దగ్గరికి చేర్చాలన్నారు. గర్భిణీలకు,బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని వారి చెంతకు చేర్చేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం మార్గం చూపుతానని అంగన్వాడీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కొందరు పై చిన్న,చిన్న అభియోగాలు వస్తున్నాయని అటు వంటివి రాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించి బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచనలు చేశారు. పలువురు చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని చేపట్టి ఆశీర్వదించారు. అనంతరం గర్భిణీలకు,బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అధికారులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, ఎం.డి.ఓ విజయ్ శేఖర్,ఎం.ఆర్.ఓ కృష్ణ కాంత్, ఐసిడిఎస్. లక్ష్మీ పార్వతి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగు దేశం,జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

- రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని నిజాంపట్నం పంచాయతీ గోకర్ణమఠం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి అనగాని ఆదేశాల మేరకు సోమవారం నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ గోకర్ణమఠంలోని వెంకటేశ్వరరావు మృతిదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ. 10 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ నేతలు నాయుడు నరసింహమూర్తి, ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, కోటేశ్వరరావు, టీడీపీ కార్యకర్తలు ఉన్నారు.

మోగనున్న పెళ్లి బాజా

విశాలాంధ్ర - చీరాల రూరల్ : శ్రావణ మాసం వచ్చింది. మూడు నెలల నిశ్శబ్ద కాలానికి తెర పడింది. మూఢమి,శూన్య మాసం ప్రభావంతో మూడు నెలలు అన్ని శుభ కార్యాలు ఆగిపోయాయి. శ్రావణ మాసం రాకతో అందరి కళ్ళల్లో ఆనందం,అందరి ఇళ్ళల్లో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. మూడు నెలలుగా ముహూర్తాలు లేక రానున్న నెలల్లో మరల శూన్య మాసం రావడంతో యువత పెళ్లిళ్లకు తొందర పడుతున్నారు. శ్రావణ మాసంలో పర్వదినాలు,శుభకార్యాలు ఈ మాసంలో వస్తుండటంతో ఇంత కాలం ఉగ్గబట్టుకుని ఆగిన శుభ కార్యాలు ఇప్పుడు ప్రారంభం కానున్నాయి. గృహ ప్రవేశాలు,శంకుస్థాపనలు తదితర శుభ కార్యాలతో పాటు పెళ్లి బాజాలు మోగనున్నాయి. మరమ్మత్తులు పూర్తి చేసుకున్న కళ్యాణ మండపాలు పెళ్లిళ్లకు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమైనాయి. ఈ నెల 17,18,22, 23 తేదీలలో మంచి ముహూర్తాలు ఉండడంతో పెళ్ళి మండపాలకు గిరాకీ ఏర్పడింది. పరిమిత మైన మండపాలు అపరిమిత మైన పెళ్ళిళ్ళు ఉండటంతో కర్తలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకుంటున్నారు. పురోహితులకు, వాద్యగాళ్లకు,ఈవెంట్ మేనేజర్లకు,పూల అలంకార వ్యాపారులకు,బట్టల దుకాణాలకు,క్యాటరింగ్ వ్యాపారులకు డిమాండ్ పెరిగింది. బంగారం ధరలు ఆకాశం నుండి నేలకు దిగిరావడంతో బంగారు ఆభరణాల దుకాణాలు కొనుగోలుదారులతో కళకళ లాడుతున్నాయి. మొత్తానికి శ్రావణ మాసం పెళ్లి బాజాలు మోగనుండటంతో శ్రావణ మాసం కళకళ లాడుతూ శ్రావణ శోభను సంతరించుకుంది.

సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కమీషనర్ నిర్మల్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణ ప్రజల సమస్యలు పరిష్కార చర్యలు దృష్ట్యా బాపట్ల పురపాలక సంఘం కార్యలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని బాపట్ల పురపాలక సంఘ కమీషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. బాపట్ల పురపాలక సంఘ కార్యలయంలో కంట్రోలో రూమ్ ఫోన్ నెం. 9849907943 ఏర్పాటు చేసి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలత్ పాటు ఇతర సచివాలయ సిబ్బందిని మూడు షిఫ్టుగా (24/7) టర్న్ డ్యూటీలు కేటాయించి సత్వర పరిష్కార చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నీరు రంగు మారటం, వీధులు పరిశుభ్రంగా లేకపోతే తక్షణమే సంబంధిత సచివాలయం లేదా పైన తెలిపిన పురపాలక సంఘ కార్యలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్‌కు సమాచారం తెలిపి పరిష్కార చర్యలు దిశగా చర్యలు చేపడతామని మున్సిపల్ కమీషనర్ స్పష్టం చేశారు.

1000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్.యు.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలంలోని జంపనివారిపాలెం ఉత్తర దిక్కున ఉన్న సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న పోరంబోకు స్థలంలో లభ్యమైన 1000 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది చిలక రాజు,గోపికృష్ణ పాల్గొన్నారు.

అపార్టుమెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

బీఎస్పీ నాయకులు కాగిత కోటేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని నందిరాజుతోట గ్రామ పంచాయతీ పరిధిలోని హెూలీ క్రాస్ స్కూల్ ఎదురుగా గల వసుధ అపార్ట్మెంట్ డ్రైనేజీ వాటర్ ప్రక్కనే ఉన్న పంట కాలువలోకి పైపులైన్ ద్వారా వదులుతున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో గంధం రవీందర్‌కి ఫిర్యాదు చేశారు. నీటిపారుదల అధికారులుకి ఫిర్యాదు చేసిన తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పంచాయతీ అధికారులు కూడా విషయమై పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ పంట కాలువ వాటర్ పడమర పిన్ని బోయిన పాలెం, వల్లువారి పాలెం,గులాం హుస్సేన్ తోట,గ్రామాలకు పంట పొలాలకు పశు పోషణకు ఉపయోగపడుతుందన్నారు. ఇదే నీరు రైతులకు కూడా తమ దాహార్తి తీర్చుకొనుటకు త్రాగుతూ ఉంటారని పేర్కొన్నారు. ఈ మురుగు నీరు వల్ల ప్రజలకు డెంగ్యూ, కలరా,మలేరియా,వ్యాధులు వస్తున్నాయన్నారు. అపార్ట్మెంట్ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని అపరాధ రుసుము విధించి ఆ సొమ్మును పంచాయతీ ఖజానాకు జమ చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జి గుదే రాజారావు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అమ్మేశ్వరరావులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలు విన్నవించారు. 156 అర్జీలు నమోదయ్యాయి. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదన్నారు. ఫిర్యాదులను పరిష్కరించి ప్రజలకు మంచి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు ఘటనపై సీఎం ప్రస్తావన

విశాలాంధ్ర - బాపట్ల : అమరావతిలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు ఘటనలో ఒక కార్యకర్త ఎస్ఐ చొక్కా పట్టుకున్నారని కల్పిత కథనం సృష్టించారని సీఎం చంద్రబాబు అన్నారు. మనం వాస్తవాలు వెల్లడించకపోతే నిజమనుకునే అవకాశం ఉందని చెప్పారు. తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టం,మంచిగా ఆలోచిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. సమావేశంలో జిల్లాకు చెందిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా నుంచి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డకు ఇవ్వాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు గొట్టం సావిత్రి. దుర్గారాణి. వీరనారాయణమ్మ, నాగమ్మ, అన్నమ్మ, తల్లులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగేశన విస్తృత పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా పట్టణంలోని సూర్యలంక రోడ్డులో గల అన్నా క్యాంటీన్ పునఃప్రారంభానికి పనులు ఎంత వరకు వచ్చినవి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పట్టణంలోని 26వ వార్డులో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం పర్యవేక్షించి పారిశుద్ధ్యానికి సంబంధించి అధికారులకు తమ సూచనలు తెలిపారు.అనంతరం పట్టణం లోని మూర్తి రక్షణ నగర్‌లో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ని పరిశీలించి ప్రజలకు పారిశుద్ధ్యమైన త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శి ఎమ్మార్వోగా శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండల తహసీల్దారుగా శ్రావణ కుమార్బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలో భాగంగానెల్లూరు జిల్లా నుండిదర్శికి బదిలీపై వచ్చారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్ గతంలో ఇక్కడ పనిచేశారు. ఎన్నికల విధుల్లో భాగంగా దర్శిలో ఇప్పటివరకు పనిచేసిన తాసిల్దారు సుజాత కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. తహసీల్దార్ నియామితులైన శ్రావణ్ కుమార్ 2019 ఎన్నికల సమయంలో ఎన్నికల డిడిగా పని చేశారు. తిరిగి 2023లో తాసిల్దార్గా విధులు నిర్వహించారు దర్శి మండలంపై పూర్తిస్థాయిలో అవగాహన అధికారిగా శ్రావణ్ కుమార్ కు పేరు ఉంది మండలంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తారనిమంచి పేరున్న అధికారిగా గుర్తింపు పొందారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో గతంలో పనిచేసిన అనుభవంతో పనిచేస్తానని సమస్యలపై వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్ సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు పలువురు వీఆర్వోలు సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది తాసిల్దారు కలిసిన వారిలో ఉన్నారు.

కష్టాల్లో కరివేపాకు రైతులు..దిగజారిన ధరలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని పలు గ్రామాల్లో కరివేపాకు సాగు చేస్తున్న రైతులు కష్టాల పాలవుతున్నారు. మార్కెట్లో ధర రోజురోజుకు పతనమవుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. కనీసం పెట్టిన పెట్టు బడి కూడా రాకపోవటంతో చేసేదేమి లేక తోటలను కొంతమంది దున్నేస్తున్నారు. మరికొంతమంది వచ్చిందే దక్కు దలని విక్రయిస్తున్నారు. వాస్తవానికి కరివేపాకు సాగు చేసిన రైతులు ఏడాదికి మూడుసార్లు ఆకు దిగుబడి వస్తే వాటిలో ఒక్కసారే ఆశించిన విధంగా ధర ఉంటుంది. మిగతా రెండు సార్లు వచ్చే దిగుబడి నష్టాలే చవిచూస్తున్నాయి. ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి అవుతుంది. దిగుబడి ఆశాజనకంగా ఉన్నా ధర లేకపోవ టంతో నష్టాలు మూట గట్టుకుంటున్నారు. మండలంలోని బోయలపల్లె, అమానిగుడిపాడు, నరసాయిపాలెం, గురిజేపల్లె, గుర్రపుసాల, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో కరివేపాకు తోటలు విపరీ తంగా సాగు చేశారు. ప్రస్తుతం మార్కెట్ లో ధర లేదని చెప్పి దళారులు కేవలం కిలో రెండు రూపాయలకు కొనుగోలు చేస్తామని చెబుతుండటంతో చేసేదేమిలేక కొంతమంది రైతులు అమ్మివేస్తున్నారు. మరికొంత మంది రైతులు తోటల్లోనే కోసి పడవేస్తున్నారు. వరుసగా ఐదు సంవత్సరాల నుంచి కరి వేపాకు తోటలు సాగుచేస్తున్న రైతులు నష్టాలపాలవుతున్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రజా ఫిర్యాదులను పరిష్కరించుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమ వారం జిల్లా పోలీస్ కార్యాల యంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి. శ్రీధర్‌రావు మరియు పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు వచ్చిన తమ తమ పిర్యాదులను రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. వారి యొక్క సమస్యలకు సానుకూలంగా స్పందించి ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, ఆయా పిర్యాదులను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో మాట్లాడి అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. అలాగే ఫిర్యాదులపై వారు తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్, భూఆస్తి వివాదాలు మరియు ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయి.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

విశాలాంధ్ర - బాపట్ల : అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేకుంటే తమ గమ్య స్థానాలకు వెళ్లాపోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని భర్తిపూడి గ్రామ కమ్యూనిటీ భవనంలో భర్తిపూడి గ్రామ సమీక్షా సమావేశంలో అధికా రులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాజకీ యాలు ఎన్నికల వరకు పరిమితం అవ్వాలని అన్నారు. నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. మండలం లోని అన్ని స్థాయిల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజల అభివృద్ధికి దోహద పడాలన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో మండలంలో జరగా ల్సిన అభివృద్ధి పనులపై నరేంద్ర వర్మ సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో త్రాగు,సాగునీరు,విద్య,వైద్యం,విద్యుత్ సరఫరా,పారిశుధ్యంపై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఒ .పి.కృష్ణకాంత్, ఎం.డి.ఓ. విజయ్ శేఖర్,ఆర్.డబ్ల్యు.ఎస్.డి.ఈ. సురేష్ శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ ఆచంట అమరేష్, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబ శివరావు,ఇనగంటి గాంధీ, అధికా రులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య సంరక్షణకు మౌలికసదుపాయాలు

పార్లమెంట్‌లో మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో నమోదయిన మానసిక ఆరోగ్య సంరక్షణ సలహా దారులు సంఖ్య, డిమాండు మరియు పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయక మంత్రి ప్రతాపరావు జాదవ్ గన్పత్రావు సమా ధానమిస్తూ దేశంలో నమోదుకాబడిన మానసిక ఆరోగ్య సంరక్షణ సలహాదారులు సంఖ్య గురించి కేంద్రం ఎలాంటి నిర్వహణ చేయలేదని, రిహాబి లిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సమా చారం ప్రకారం 3,551 మంది క్లినికల్ మనస్త త్వవేత్తలు, 2,828 పునరావాస మనస్తత్వవేత్తలు మరియు 209 మంది పునరావాస అభ్యాసకులు నమోదుకాబడ్డారని తెలిపారు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో తృతీయ సంరక్షణ భాగం క్రింద 29 సమర్థత గల సెంటర్లు మంజూరు చేయబడ్డాయని, వీటి వలన పి.జి. విభాగ విద్యా ర్థులకు మానసిక అగ్యోగ్య ప్రత్యేకతల మరియు తృతీయ స్థాయి చికిత్స సౌకర్యాలపై అవగాహన పెరుగునని తెలిపారు. దీనికి తోడు, 47 పి.జి. విభాగాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం 19 ప్రభుత్వ వైద్య కళాశాలల మద్దతు తెలిపిందని మరియు మానసిక అగ్యోగ్య సేవలు అందించుటకు 22 అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థలతోపాటు పి.యం. జన ఆరోగ్య యోజన పథకం అందుబాటులో వున్నాయని తెలిపారు. దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో మానసిక ఆరోగ్య సేవలు పెంచుటకు ఆన్ లైన్ శిక్షణా తరగతులను ప్రభుత్వం 3 కేంద్ర మానసిక వైద్య సంస్థలలో కల్పించిందని తెలిపారు. దేశంలో మానసిక ఆరోగ్య సౌకర్యాలు అందించుటకు కేంద్ర నిధులతో 747 జిల్లాలలో జిల్లా మానషిక వైద్య కార్యక్రమాలను అమలుచేయుచున్నదని, సామాజిక మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా మానసిక రోగులకు అన్ని పరీక్షలు, మందులు, పడకలు, అంబులెన్సులు మొదలగునవి ఉచితంగా అందించబడుచున్నవని మరియు 2022 లో ప్రారంబిన జాతీయ టెలి మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద 36 రాష్ట్రాలు 53 టెలి మానస్ సెల్స్ ను కూడా ఏర్పాటు చేశాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వేటపాలెం : దత్తక్షేత్రం కాలనీలో,వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్టలపై కల్లూరి నాగరాజు చేసిన భూకబ్జాలు,అక్రమ నిర్మాణాలపై, అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ చేసి ఆక్రమణలను,అక్రమ నిర్మాణాలను తొల గించి అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు అతనికి సహకరించిన స్థానిక వీఆర్ఓ అమూల్య మీద తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టమని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. గతంలో రూడ్ సెట్ సంస్థ కోసం కేటాయించిన భూమిలో కొందరికి ఇంటి స్థలాలు కేటాయించగా మిగిలిన భూమిని అక్రమ పద్ధతిలో గతంలో పదవీ విరమణ చేసిన తహసీల్దార్ సహ కారంతో నిబంధనలకు విరుద్ధంగా,తప్పుడు పద్ధతి లో రికార్డులు సృష్టించిన రిటైర్డ్ తహసీల్దార్,స్థానిక విఆర్ఓ అవినీతికి పాల్పడి పెద్దమొత్తంలో కల్లూరి నాగరాజుకు మిలిటరీ కోటా పేరుతో అక్రమ పద్ధతిలో బినామీ పేర్లతో ఇంటి స్థలాలను కట్ట బెట్టారని స్థానికులు ధనుంజయ్,వెంకటేశ్వర్లు ఆరో పించారు. దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలాలను వీఆర్వో అమూల్య సహకారంతో నాగరాజు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దత్తక్షేత్రం కాలనీలోని ప్లాట్ నంబర్ 202కు దక్షిణం వైపున ఉన్న ఖాళీ స్థలం కూడా కల్లూరి నాగరాజు రిటైర్డ్ తహశీల్దార్,స్థానిక విఆర్ఓ అమూల్యలను ప్రలోభ పెట్టి, అవినీతికి పాల్పడి వారి సహకారంతో ఆక్రమించుకుని ప్రహరీ నిర్మాణం చేశారని,ప్రహరీ నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్థానిక విఆర్ఓ అమూల్య నిర్మాణ పనులను ఏమాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని,దత్తక్షేత్రం కాల నీలో ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నా స్థానిక విఆర్ఓ అమూల్య అడ్డుకోకపోవడం, ఉన్న తాధికారులకు సమాచారం ఇవ్వకపోవడమే కా కుండా, క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన ఉన్నతా ధికారులకు వాస్తవ సమాచారం తెలియజేయ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వెంట సంబంధిత రికార్డ్స్ వెంట తీసుకురాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీ ఆర్వో సహకారంతోనే స్ట్రెయిట్ కట్ కరకట్టను కూడా నాగరాజు ఆక్రమించి ఇనుపకంచెతో ఫెన్సింగ్ వేశాడని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు.

తహసీల్దార్‌గా రజిని బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండల తహసిల్దార్‌గా జి రజిని కుమారి సోమవారం ఉద్యో గ బాధ్యతలు స్వీకరించారు ఈమె పల్నాడు జిల్లా దుర్గి మండల తహసీల్దార్‌గా పని చేస్తూ బదిలీపై వచ్చి కురిసేడు తహసీల్దారుగా స్వీకరించారు.

సబ్జెక్టు కాంప్లెక్స్‌లు పునర్వ్యవస్థీకరించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గత మూడు సంవత్సరాల నుండి సబ్జెక్టు కాంప్లెక్సులు మార్పు చేయలేదని కావున ఉపాధ్యాయుల సౌలభ్యం కొరకు సబ్జెక్టు కాంప్లెక్సులు పునర్వ్యవస్థీకరించాలని ఏపీటీఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జెయస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూ ల్ విజ్ఞప్తి చేశారు. పాత విధానం వలన కొంత మంది ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని కావున అధికారులు ఆలోచించి కాంప్లెక్సు లు మార్పు చేయాలనీ వారు కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్ సువర్ణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని వెలిగండ్ల ఎమ్మార్వో ఎం సువర్ణ తన బృందంతో సోమవారం కనిగిరి ఎమ్మెల్యేను మర్యాదపూ ర్వకంగా కలసి మండలంలోని రెవెన్యూ సమస్య లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రైతులందరూ పంట వేసిన పంట పొలాలను ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి. డి.జవహర్లాల్ నాయక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యం నందు వీఆర్వోలకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈ పంట, మరియు సిసిఆర్సి కార్డులు పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడు తూ పంటలు వేసిన ప్రతి రైతు పొలాలను ఈ పంట నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మా మాట్లాడుతూ సిసిఆర్సి కార్డులు మీకు కేటాయించి న టార్గెట్స్ ని త్వరగా పూర్తి చేయాలనీ, ఈ పంట నమోదు జాయింట్ అజామాషి గా చేయాలనీ చెప్పడము జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రియాంక దీప్తి పంట కోత ప్రయోగా లు గురించి అవగాహనా కల్పించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎస్సీ,బీసీలకు నివాస స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : సూర్యలంక అడవి పంచాయతీలో 20 సంవత్సరాల నుండి ఎస్సీ,బీసీలు స్థిరమైన నివాస స్థలం లేకుండా జీవిస్తున్నారని జై భీమ్‌రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు.మండలం అడవి పంచాయతీ సూర్యలంక ప్రాంతంలో అనధికారిక కట్టడాలను తొలగించి అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు,పల్లికారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్‌ని పర్రె కోటయ్య కోరారు. ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే తక్షణమే ఈ సమస్యని పరిష్కారం చేసి వాళ్లకి ఇళ్ల స్థలాలు కేటాయించి,పక్కా ఇల్లు నిర్మించాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని పర్రె కోటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల వినయ్ రాజు,మచ్చ మేరెమ్మ వెంకాయమ్మ,నక్క నాగమ్మ సుబ్బులు, ఉప్పు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నాలుగు అర్జీలు

విశాలాంధ్ర - రేపల్లె : రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. మొత్తం నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఆర్డిఓ కార్యాలయ ఏవో జాన్ పీటర్ తెలిపారు.ఈ పరిష్కార వేదికలో నగరం మండలం సజ్జావారిపాలెం,ఉల్లిపాలెం దగ్గర వైన్ షాప్ ఉండుట వలన త్రాగిన మందు సీసాలను పంట కాలవలోనూ,రహదారి బాటలోనూ, పొలాలలో వేయిట వలన దాని చుట్టుప్రక్కల స్కూలు ఉండటం వలన ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంటుందని ఫిర్యాదు చేశారు. రేపల్లె మండలం 13వ వార్డు వేమూరి తిరుపతిరావు అనే వ్యక్తి తనకు నీటి కనెక్షన్ లేకపోయినా వాటర్ టాక్స్ వచ్చిందని వాటర్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని పిర్యాదు చేశారు. రేపల్లె మండలం పిరాట్లంక గ్రామ కాపరుస్తులైన నీలా అప్పారావు మురుగునీరు సమస్యను తీర్చాలని వినతిపత్రం అందజేశారు. నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామం నుండి మట్లపూడి నాగేశ్వరరావు బేతపూడి భీమయ్య అనే వ్యక్తి కాలవ పోరంబోకును తమకు 1985 సంవత్సరంలో కొబ్బరి చెట్లు పెంచుకోమని ఇచ్చారని కోరుతూ అర్జీలు అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు.

వరద బాధితులు కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సీపీఎం, సీఐటీయూ ఇతర ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో రేపల్లె పట్టణంలో వ్యాపార విక్రయ కేంద్రాలలో కార్మికుల పని పరిశ్రమలలో రూ.11,400 రూపాయలు విరాళాలు సేకరించామని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మండలాల్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ కేరళలో వరదల కారణంగా 300 మంది పైగా మృతి చెందినా వయనాడ్ వరదబాధితులను ఆదుకోవటానికి ప్రజలు స్పందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కె. అశ్విరాథం, కె.రమేష్,జే. ధర్మరాజు,డి.శ్రీనివాస్, వై.నవీన్,ప్రవీణ్, నాగరాజు, సీఐటీయూ నాయకులు ఖాలేషా,అనిల్,మాణిక్యరావు,సుబ్బారావులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-కొల్లూరు : ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో చోటుచేసుకున్న ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు తీవ్ర గాయాలకు గురైన సంఘటన కొల్లూరు కరకట్ట వద్ద జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. విజయవాడకు చెందిన కోటి, లాజరు అనే ఇరువురు వ్యక్తులు స్కూటీపై రేపల్లె సమీపంలోని చేపల చెరువుల వద్దకు వెళుతుండగా కొల్లూరు సమీపంలో వారు ప్రమాణిస్తున్న వాహనం అదుపుతప్పి రోడ్డు అంచుల కిందకు దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇరువురు కింద పడటంతో గాయాలపాలయ్యారు. 108 వాహనంలో స్థానికులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

లంక గ్రామాలకు పొంచి ఉన్న వరద విపత్తుపై సమీక్ష

- ప్రజలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణా నది ఎగువ పరివాహక ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లు నిండుకుండలా మారాయని దీంతో లంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉందని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ అన్నారు.సోమవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో రేపల్లె, భట్టిప్రోలు, కొల్లూరు, మండల తహసీల్దార్లతో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో వరద విపత్తు నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలుపై సమీక్ష సమావేశం ఆర్డిఓ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణా నది కరకట్ట ఎక్కడైతే బలహీనంగా ఉందో అక్కడ వెంటనే ఇసుక కట్టలు,సిమెంట్, కంకర, ఇసుక అందుబాటులో పెట్టుకుని కరకట్టలను పటిష్టంగా రూపొందించాలన్నారు.కరకట్ట బ్యారేజీకి వరద నీటిని సముద్రంలోకి వదిలే సమయంలో దిగువ నున్న లంక గ్రామాలకు వరద విపత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు.కృష్ణా నదికి ఎనిమిది లక్షల క్యూసెక్కుల పైగా వరద నీరు సముద్రంలోకి విడుదల అయ్యే అవకాశాలు ఉండటంతో వరద ప్రభావిత ప్రాంత గ్రామాల్లో ప్రజలను,ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్ని శాఖల అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాలకు వచ్చిన వరద బాధితులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు.భోజన వసతి కల్పించేందుకు అవసరమైన సామాగ్రి గ్యాస్ సదుపాయాలతో పాటు,విద్యుత్ అంతరాయం ఏర్పడిన,అసౌకర్యం లేకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.ప్రజల తరలింపునకు పడవలు ఏర్పాటు చేసుకోవాలని మంచినీటి ఇబ్బంది లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గర్భిణీ స్త్రీలు వరదల కారణంగా ఇబ్బందులకు గురికా కుండా ఉండేందుకు బంధు వుల ఇళ్లకు, సురక్షిత ప్రాంతాలకు, లేదా పునరావాస.కేంద్రాలకు ముందు గానే తరలి వెళ్లాలన్నారు. సచివాలయ ఉద్యోగుల విధులలో పాల్గొని లంక గ్రామాల్లోని కుటుంబాల సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు.ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తే పెనుమూడి, పల్లెపాలెం, ముంపునకు గురవుతుందని అక్కడ నివసిస్తున్న వారికి పెనుమూడిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నా హాలు చేస్తున్నామని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో రేపల్లె తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, కొల్లూరు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రేపల్లె ఎంపీ డీవో ఇన్‌ఛార్జి మల్లికార్జున రావు,కొల్లూరు ఎంపీ డీవో లక్ష్మి కుమారి, వీఆర్వోలు, ఆర్.సి నది పరివాహక ప్రాంత సిబ్బంది పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బేతపూడి, పిరాట్లంక,అడవిపాలెం,గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు.తల్లి పాల ప్రాముఖ్యత,తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆర్ వెంకటరత్నమ్మ,హెల్త్ డిపార్టుమెంట్ సుబోసన్ తెలియజేశారు.వైద్య ఆరోగ్య శాఖతో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతి రాజ్ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు) బిడ్డకు అమృతం లాంటివి అని వివరించారు.తల్లి పాలు సంపూర్ణ ఆహారం అన్నారు.వాటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ,అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు.బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు.6 నెలలు దాటిన తర్వాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు.తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని డాక్టర్ తెలిపారు.పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతా యన్నారు.ముఖ్యంగా గర్భిణి స్త్రీలకు,బాలింతలకు,కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోను తల్లి పాల వారోత్సవాలు,అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ రజిని,పి. నాంచారమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాల్గుణ మృతి తీరని లోటు

విశాలాంధ్ర - రేపల్లె : వైయస్సార్ పార్టీ పట్టణ నాయకులు దాసరి కృష్ణ పాల్గుణ ఆదివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.పాల్గుణ మృతితో వైసీపీ నేతల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.వైఎస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు. అందరితో పార్టీలకు అతీతంగా కలసి మెలిసి ఉండే పాల్గుణ ఇక లేడు, రాడు అనే వార్తను అతని శ్రేయోభిలాషులు వైయస్సార్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు.పాల్గుణ పార్థివ దేహంపై రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు,పట్టణ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, పట్టణ పుర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు మృతదేహంపై పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కన్నీటితో వీడ్కోలు పలుకుతూ అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు.

బాధితులకు న్యాయం చేయాలి

అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్

విశాలాంధ్ర -బాపట్ల : బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి,నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని,పోలీస్ అధికారులను ఆదేశించారు.కుటుంబ కలహాలు,భూ వివాదాలు, ఇతర సమస్యలపై 55 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీకి విన్నవించు కున్నారు.ఈ కార్యక్రమంలో ఇనిస్పెక్టర్ సిహెచ్. సింగయ్య,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.